




సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 09 డిసెంబర్ 2025 - పేజీలు 10

# చలికి వణికిస్తున్న వ్యాధులు..!



- వాతావరణంలో మార్పులు పెరిగిన చలితీవ్రత
- పెరుగుతున్న శ్వాస సంబంధ సమస్యలు
- పలు ఆరోగ్య సమస్యలతో ఇంటికో బాధితుడు
- స్క్రబ్ టైపస్‌తో జ్వరపీడుతుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తున్న వైద్యులు

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : రోజూ ప్రాతఃకాలంలోనే పొలం వెళ్లి పనిచేసుకొచ్చే యువకులు సైతం రోజుల తరబడి వేధిస్తున్న జలుబుతో ఇబ్బంది పడుతున్నారు. మరి కొంతమంది జలుబుతోపాటు తగ్గని దగ్గుతో స్థానిక ఆర్ఎంపి వైద్యుల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు జరపీడితుల సంఖ్య పెరిగింది. ఇటీవల పెరిగిన చలితీవ్రత, వాతావరణంలో అనూహ్య మార్పులతో

### పల్లెలను చుట్టుముట్టిన వ్యాధులు



పల్లెలను వ్యాధులు చుట్టుముట్టాయి. ఇటీవల పెరిగిన చలితీవ్రతతో చిన్నపిల్లలు, పెద్దవారి లోనూ ప్రధానంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి సమస్యలు అధికమయ్యాయి. వైరల్ జ్వరాలు నమోదవుతున్నాయి. 40 ఏళ్లు పైబడిన వారు, వృద్ధుల్లో కీళ్లనొప్పులు, అలాగే ఆస్తమా రోగులు శ్వాస తీసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ కాలంలో రాత్రి మొదలు ఉదయం వరకూ విపరీతమైన మంచు వాతావరణం ఉండటంతో ఎముకల్లో నొప్పి, కీళ్ల సమస్యలు నడి వయసు వారిని సైతం వేధిస్తున్నాయి.

2 లో



## నరసరావుపేటలో డిస్ట్రిక్ట్ లెవల్ పారా ఒలింపిక్స్ క్రీడలు

**- పోటీలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేటలో శంకర భారతిపురం జడ్‌పీహెచ్ఎస్ స్కూల్‌లో డిస్ట్రిక్ట్ లెవల్ వన్ డే స్పోర్ట్స్ పారా ఒలింపిక్స్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, సమగ్ర శిక్ష వికలాంగుల పారా ఒలింపిక్స్ క్రీడలను ప్రారంభించారు. జిల్లా నుంచి దాదాపు 300 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద

వివరాలు 2లో...



## ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

**- ఎస్పీ వకుల్ జిందల్**

వివరాలు 2లో...

## ఉద్రిక్తంగా మారిన విద్యార్థి ఉద్యమం

- విద్యార్థులపై ఖాకీ క్రౌర్యం
- తాడేపల్లిలో అరెస్టు - దుగ్గిరాల తరలింపు



2 లో

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వారు కరడుగట్టిన తీవ్రవాదులు కారు.. కాకలు తీరిన కిరాతకులు అంతకన్నా కాదు. వారంతా విద్యార్థులు! ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి తమ చదువుకు పట్టిన గ్రహణం తొలగించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినా పోలీసులు వారిపై విరుచుకుపడ్డారు. పై నుంచి ఎవరో ఆదేశాలు జారీ చేసినట్లు ఒక్కసారిగా లాఠీలు ఝులిపించారు. ఖాకీ క్రౌర్యాన్ని విద్యార్థులకు రుచి చూపించారు. బూటు కాళ్ళతో కొట్టుకుంటూ రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి బలవంతంగా పోలీసు వ్యానులో కుక్కేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక

## ముగ్గురు అంతర్ జిల్లాల దొంగల అరెస్ట్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ముగ్గురు అంతర్ జిల్లాల దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 3.50 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు. సోమవారం మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం, ఎస్ఐ

వివరాలు 2లో...

## స్క్రబ్ టైఫస్ వలన మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలి





2 లో

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో స్క్రబ్ టైఫస్' జ్వరాల వలన మరణాలు సంభవించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వైద్య ఆరోగ్యశాఖ ను సమన్వయం చేసుకుంటూ పంచాయతీ, రెవెన్యూ శాఖలు ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్క్రబ్ టైఫస్' జ్వరాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలు, హౌసింగ్ , ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ వార్డు సచివాలయ



## తొమ్మిదింటికే మూతపడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులు

2లో..

# నరసరావుపేటలో డిస్ట్రిక్ట్ లెవల్ పారా ఒలింపిక్స్ క్రీడలు

మొదటి పేజీ తరువాయి





బాబు మాట్లాడుతూ సమాజంలో మానసిక వికలాం గులు ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. వారి కన్నా శారీరక వికలాం గులు చాలా ఉన్నతులు అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో భవిత సెంటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ ఇవి వికలాంగు ల అభివృ ద్ధికి కీలకమని తెలిపారు. భవిత సెంటర్ల ద్వారా వికలాంగ విద్యార్థులకు ఫిజియో థెరపీ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటా యి. ఉమ్మడి కూటమి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు ఎంతో ముఖ్యమైనవి అని ఆయన వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 6,000 మంది వికలాంగ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 28 మండలాల్లో భవిత సెంటర్లు ఉన్నాయని, వీటి ద్వారా వికలాంగులకు అవసరమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పారా ఒలింపిక్స్ క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్రీడా ప్రాంగణాన్ని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరుపుకునేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వలన మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలి

**– లే అవుట్లలో ఆప్షన్ 3లో ఇళ్ళు నిర్మాణాలు నాణ్యంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

మొదటి పేజీ తరువాయి

సేవలు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పీహెచ్సీ వైద్యులు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం కుట్టడం వల్ల స్క్రబ్ టైఫస్' జ్వరాల వస్తాయని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ జ్వరాలు నమోదు అవుతున్న, ప్రస్తుతం దీని వలన తీవ్ర అనారోగ్యం, మరణాలకు దారి తీస్తుందని అని చెప్పారు. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైఫస్ గా అనుమానించవచ్చునని తెలిపారు. జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గకుంటే జీ జీ హెచ్ కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణానికి సంబంధించి గతంలో లే అవుట్లలో ఆప్షన్ 3లో ఇళ్ళు నిర్మించిన కాంట్రాక్టర్ల పనులను పరిశీలించి డీవియేషన్లు ఉంటే వాటిని సరిచేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 3డీ మోడల్ లో గృహాల నిర్మాణానికి అనువుగా ఉన్న లేఔట్లను గుర్తించాలన్నారు, ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన పశువుల పాకలు వచ్చే వారం నాటికి నూరు శాతం గ్రౌండ్ చేసి డిసెంబర్ 15 నాటికి పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.కొర్ర విజయలక్ష్మి మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ జ్వరాల లక్షణాలు, చికిత్స, అనుసరించాల్సిన ఇతర పద్ధతులను వివరించారు. పొలం పనులకు వెళ్లే వారు రబ్బరుతో తయారుచేసే షూలు ధరిస్తే మంచిదని, పాత మంచాలు, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం మంచిదన్నారు, నివాసం ఉండేచోట ఎలుకలు సంచరించకుండా చూసుకోవాలన్నారు.నేలపై నిద్రించే సమయంలో దుప్పట్లు ఉపయోగించాలన్నారు. రాత్రి వేళల్లో ఒంటిని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించటం తదితర ముందస్తు జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో వి జ్యోతి బసు , సీపిఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్ పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్ జిల్లాల దొంగల అరెస్ట్

**-రూ.3.50 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళీకృష్ణ**


మొదటి పేజీ తరువాయి



చిరుమామిళ్ల వెంకట్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. విశాఖపట్టణానికి చెందిన తోట శివకుమార్, వరలక్ష్మి దంపతులు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో 150 కి పైగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబర్ రెండవ తేదీన ఓ చోరీ కేసులో తిరుపతి పోలీసులు తోట శివకుమార్ ను అరెస్టు చేసి కడప జైలుకు తరలించారు. నవంబర్ ఒకటో తేదీన బెయిల్ పై విడుదలైన నిందితుడు శివకుమార్ తన భార్య వరలక్ష్మితో కలసి జైల్లో తనకు పరిచయమైన కడప జిల్లా అక్కయ్య పల్లి కి చెందిన షేక్ ఇంతియాజ్ నివాసానికి వెళ్లారు. ముగ్గురు కలిసి తమ ఖర్చులు కోసం దొంగతనాలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కలిసి నవంబర్ నాలుగో తేదీన విజయవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చేరుకుని దొంగతనం చేసేందుకు రెక్కీ నిర్వహించారు. అదే రోజు రాత్రి యర్రబాలెం శ్రీనగర్ కాలనీలోని భూక్యా వీరాంజనేయులు నివాసంలో చొరబడి బీరువా లోని ఆరు జతల వెండి పట్టీలు, ఒక జత బంగారు చెవి దిద్దులు, ఒక జత బంగారు మ్యాటీలతో పాటు రూ.20వేల నగదును దోచుకున్నారు. దీంతో బాధితుడు వీరాంజనేయులు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం రూరల్ ఎస్సై వెంకట్ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

# తొమ్మిదింటికే మూతపడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులు

మొదటి పేజీ తరువాయి




**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం వెల్లటూరి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొమ్మిదింటికే తలుపులు వేయటం జరిగింది గతంతో పోల్చుకుంటే ఈరోజు ఇంకొంచెం లేటుగా వేసినట్టే అంటున్నారు అక్కడ ప్రజలు ప్రతిరోజు 8 కి తలుపులు క్లోజ్ అవుతాయని ఆదివారం రోజున అటువైపుగా వెళ్తున్న సూర్య ప్రతినిధికి ఏడింటికే తలుపులకు తాళం వేసే దృశ్యం చూసి వాళ్ళని ప్రశ్నించగా లోపలికి వెళ్లి చూడగా అక్కడ ఎవరూ లేకపోవడంతో వాళ్ళని అడగగా వస్తారండీ ఏమోనండి అని పొంతన లేని సమాధానాలు చెప్పడం జరిగింది అక్కడ రాత్రి వేళల్లో డ్యూటీ కి సంబంధించిన డాక్టర్లు గానీ నర్సులు గాని ఎవరూ ఉండటం లేదని సెక్యూరిటీ ఒక్కళ్ళే ఉంటారని ప్రజలు చెబుతున్నారు ఇక్కడ మొత్తం పనిచేసే సిబ్బంది 14 మంది ఉన్నప్పటికీ ఇక్కడ రాత్రి వేళల్లో ఎవరూ ఉండట్లేదని ఇక్కడ ప్రజలు చెబుతున్నారు బొల్లాపల్లి మండలంలోని ఎనుకబడిన గ్రామాలు చాలా ఉన్నప్పటికీ వాటన్నిటిలోకల్లా కూడా వెల్లటూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే పెద్దగా ఉంటుంది ఇలా రాత్రి వేళల్లో సిబ్బంది లేకపోతే దూర ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు అత్యవసర పరిస్థితులలో ఇక్కడ అందుబాటులో లేకపోతే ఎంత ఇబ్బంది పడతారు అన్నది ఆలోచించదగ్గ విషయం ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రాత్రి వేళల్లో ఇక్కడ సిబ్బంది ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# చలికి వణికిస్తున్న వ్యాధులు..!

మొదటి పేజీ తరువాయి

ఇంటికొకరు అనారోగ్యం బారిన పడుతున్నారు. పల్లెలను వ్యాధులు చుట్టుముట్టాయి. శ్వాసకోశ సంబంధ సమస్యలు పెరుగుతు న్నాయి.

## నీటి కాలుష్యంతో ముప్పు

నీటి కాలుష్యం కారణంగా డయేరియా, పచ్చకామెర్లు, వైరల్ జ్వరాలు, చికెన్‌ఫాక్స్, పిల్లల్లో మీజిల్స్, నీళ్ల విరేచనాలు, గవద బిళ్లలు,వలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, ప్రస్తుతం చెరువుల్లో కొత్తగా చేరిన నీటిని అధికార యంత్రాంగం కొళాయిల ద్వారా గృహాలకు విడుదల చేయడంతో రోగాలు మరింత అధికంకానున్నాయి. అయితే కొళాయిల ద్వారా ఇచ్చే నీటిని ఏరోజుకారోజు నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధి చేసిన అనంతరం అందించాల్సిన యంత్రాంగం కొన్ని ప్రాంతాలలో అలాగే వదిలేయ దంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగటం, చలి,మంచు సమయంలో బయటికి రాకుండా ఉండటం, స్వెట్టర్లు ధరించి బయటకు వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు.

## జ్వరాల పట్ల అప్రవర్తమైన వైద్యులు

ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గంలో రాజుపాలెం మండలంలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్, ముప్పాళ్ళ మండలంలోని రుద్రవరంలో స్క్రబ్ టైఫస్ తో ఇరువురు మృతి చెందడంతో జిల్లా వైద్యజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ప్రాథమిక, ఏరియా, జిల్లా వైద్యశాలల్లో జరపీడుతులను ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు పరిశీలిస్తున్నారు. ఇటీవల ఏదైనా గ్రామం వెళ్లి వచ్చారా..? ఏమైనా పురుగు కుట్టినట్టు అనిపిస్తుందా..? ఎక్కడైనా నల్ల మచ్చలు శరీరంపై ఉన్నాయా అని జలపీడితులను వైద్యులు ప్రశ్నించి స్క్రబ్ టైపస్ వ్యాధి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# నేడు వర్చువల్ గా డ్రగ్ స్టోర్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాలు ప్రారంభం

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మంగళవారం రాష్ట్రంలోని డ్రగ్ స్టోర్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళగిరి ఎపిఐఐసి 6వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలను మంగళవారం ఉదయం 10.30 గంటలకు మంత్రి ప్రారంభిస్తారని అన్నారు.

# ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన PGRS కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో సీఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సెల్ ద్వారా ప్రతి సోమవారం వస్తున్న ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఆన్లైన్ ద్వారా పంపించి, అక్కడికక్కడే ప్రజలకు నిర్ధారణ పత్రం అందిస్తున్నామని, అదే విధంగా సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి వారు తీసుకున్న చర్యల గురించి కూడా నివేదిక కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు దారుల్లో ముసలి వారు, వీల్ చైర్ లో ఉన్నవారు, నడవలేని వారి వద్దకు %జజూ% డిఎస్పీ మధుసూదన్ రావు నేరుగా వెళ్లి, వారి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) %+ుు% రమణమూర్తి, డీఎస్పీలు బెల్లం శ్రీనివాస్(ట్రాఫిక్), శ్రీనివాసరెడ్డి (మహిళా పోలీస్ స్టేషన్), సీఐ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్రిక్తంగా మారిన విద్యార్థి ఉద్యమం

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ శాఖ కార్యాలయ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ.. దాన్ని ఎలాగైనా భగ్నం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విద్యార్థులపై జులుం చేశారు. దొరికినోళ్లను దొరికినట్లు చావబాదుతూ దొంగల మాదిరి పోలీసు వ్యానులో ఎక్కించి పలు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించుకుంటూ చివరికి దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**నారా వారి మాటలు – నీటి మీద మూటలు**
**– పానుగంటి ఫైర్**

ఈ సందర్భంగా వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు అబద్ధాలు విని విని మన రాష్ట్రంలో, "నారా వారి మాటలు – నీటి మీద మూటలు" అనే కొత్త సామెత పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గంటి, రవి, పేటేటి నవీన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వినోద్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కోమల సాయి, ఒంగోలు జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మంగళగిరి అధ్యక్షుడు సందీప్, గుంటూరు నగర అధ్యక్షుడు రవి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు కరీం, కిరణ్, రాజేష్, సతీష్, అజయ్, రామకృష్ణ, మస్తాన్, ప్రభు, హరి, సుభాని, బాలు, అబ్బాస్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్‌కు గురైన ఆరోగ్య శాఖ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవడానికి కమిషనర్ సుముఖత

**- రాష్ట్ర నాయకత్వానికి అభినందనలు తెలిపిన ఏపీఎన్ జిఓ జిల్లా కమిటీ**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వైద్య శాఖ కమిషనరు వారు ఆకస్మిక తనిఖీకు నవంబర్ 3వ తారీఖున సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చిన సందర్భంలో గణపవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తలుపులు వేసి ఉన్నాయనే కారణం చూపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సంబంధించిన 12 మంది ఉద్యోగులను సస్పెన్షన్ చేయడం జరిగింది. ఆ సస్పెన్షన్ ను తీవ్రంగా పరిగణించిన ఎ. విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షులు వారు పీహెచ్సి సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయుట అనాలోచితమైన చర్య అని కమీషనర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి దృష్టికి తీసుకుని వెళ్లి తక్షణమే అనాలోచితంగా సస్పెండ్ చేసిన 12 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులను విధులలోకి తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుల వారి వాదనతో ఏకభవించిన కమిషనర్ సస్పెండ్ ఉత్తర్వులను రద్దుచేసి, సస్పెండ్ చేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంలో రాష్ట్ర అధ్యక్షులు వారు వైద్య శాఖ ఉద్యోగులకు సరైన రక్షణ సదుపాయాలు లేకుండా రాత్రిపూట విధులు నిర్వహించమని ఆదేశాలు జారీ చేయటం ఇబ్బందికరమని, ప్రభుత్వం తక్షణమే రాత్రిపూట విధులు నిర్వహించే స్టాఫ్ నర్సులకు తగిన రక్షణ కల్పించవలసిందిగా కోరారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ వారు తెలిపారు. అనాలోచితంగా ఉద్యోగస్తులను సస్పెండ్ చేసి మానసికంగా, సామాజికంగా ఇబ్బందులు పాలు చేసిన అధికారుల చర్యకు స్పందించి తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేసే దిశగా ప్రయత్నం చేసిన ఏ విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులు వారికి, డి.వి.రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు మర్లపాటి రామకృష్ణకి మిగతా ఏపీ ఎన్జీవో సంఘ నాయకులందరికి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి గిరిజన, ప్రజా సంఘాలు డిమాండ్

**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గిరిజన ప్రజా సంఘాలు బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామంలో సర్వేనెంబర్ 430 లో ప్రభుత్వ బంజర భూమి 170 ఎకరాలు కలదు. గత కొంతకాలం నుండి ఏపీ గిరిజన సంఘం, గిరిజన సంఘాల ఐక్యవేదిక, పిడిఎం తదితర ప్రజాసంఘాలు జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. నేటి వరకు రెవిన్యూ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన తిరిగి ఈ రోజు బొల్లాపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే సమగ్ర సర్వే జరిపి నిరుపేద గిరిజనులకు భూములు పంచాలని కోరుతున్నాము. బొల్లాపల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామకోటయ్య కీ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్ ఐక్య గిరిజన సమాఖ్య రాష్ట్ర స్థాయి కార్యదర్శి బి. శీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, పిడియం నాయకులు షేక్ మస్తాన్రావు నల్లపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.నాగరాజా**

గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : గుంటూరు న్యాయ సేవాధికార సంస్థ లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్‌లో (లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్)లో పనిచేయుటకు అర్హులైన న్యాయవాదుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ ఇన్ ఛార్జ్ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై. నాగరాజా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ (ఒక పోస్టు) ఒప్పంద ప్రాతిపదికన రెండు సంవత్సరాల కాలానికి లేదా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సవరించిన పథకం %-%2022 మార్గదర్శకాల ప్రకారం నియమించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు గుంటూరు జిల్లా న్యాయస్థాన వెబ్‌సైట్‌ను https://guntur.dcourts.gov.in సందర్శించాలని కోరారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టుకు దరఖాస్తు చేయు న్యాయవాదులు క్రిమినల్ లాలో 1 నుండి 3 సంవత్సరాల ప్రాక్టీస్ అనుభవం, మంచి మౌఖిక, లిఖిత కమ్యూనికేషన్ నైపుణ్యాలు, డిఫెన్స్ కౌన్సెల్ (న్యాయవాది)గా నైతిక బాధ్యతలపై సంపూర్ణ అవగాహన, ఇతరులతో సమర్థవంతంగా, ఫలప్రదంగా పనిచేయగల సామర్థ్యం, మంచి రచనా, పరిశోధనా నైపుణ్యాలు, ఐటీ పరిజ్ఞానం, కంప్యూటర్ పనితీరులో నైపుణ్యం కలిగి ఉన్నవారు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తులను సమర్పించాలని ఆయన అన్నారు. రూ.25 వేలు నెలసరి వేతనం ఉంటుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు కేసులు దాఖలు చేయడం, మెజిస్ట్రేట్ ట్రయల్ కేసుల్లో విచారణలు నిర్వహించడం, రిమాండ్/జామీను, ఇతర వివిధ పనులు చేపట్టడం, లీగల్ ఎయిడ్ పొందిన కేసుల్లో న్యాయ పరిశోధన చేయడం, ఆదేశాల మేరకు జైలు సందర్శనలు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లకు వెళ్లడం, అరెస్టు ముందు దశలో సహాయం అందించడం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్/డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌లకు లీగల్ ఎయిడ్ కేసుల నిర్వహణలో సహకరించడం, అభియోగ పత్రంలో ఉన్న సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత, అలాగే నిందితుడి అభిప్రాయాలు విని, రక్షణ వ్యూహం రూపొందించడంలో సహాయం చేయడం, ఆరోపణలు ఉన్న నేర స్థలాన్ని సందర్శించడం, కుటుంబ సభ్యులతో చర్చలు జరపడం తద్వారా రక్షణ వ్యూహం కోసం అవసరమైన, ప్రభావవంతమైన సమాచారం సేకరించడం, లీగల్ ఎయిడ్ కోరేవారి ప్రశ్నలను పరిష్కరించడం, లీగల్ ఎయిడ్ పొందిన వారి కేసుల పురోగతిని వారికి తెలియజేయడం, లీగల్ ఎయిడ్ కేసుల పూర్తి ఫైళ్లను సిద్ధంగా ఉంచడంలో సహాయం చేయడం, క్రిమినల్ వ్యవహారాలకు సంబంధించిన న్యాయ సందేహాలను ఫోన్ ద్వారా పరిష్కరించడం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అప్పగించే ఇతర పనులు, లీగల్ సర్వీసెస్ అథారిటీ అప్పగించే ఏ విధినైనా నిర్వహించాలని చెప్పారు.


# మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల కోటేశ్వరరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం స్థానిక వైష్ణవి కళ్యాణ మండపం ఎదురు వీధిలో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వుద్దరాజు పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా గోలి బాలమోహనరావు, సంయుక్త కార్యదర్శులుగా డోకుపర్తి నరేంద్ర, ధర్నాసి వెంకట రమణ, కోశాధికారిగా తిరువీధుల నరసింహమూర్తి నియమితులయ్యారు. అలాగే మరో 12మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యుల సూచనల మేరకు అసోసియేషన్ చేపట్టబోయే కార్యక్రమాలను అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు వెల్లడించారు. మంగళగిరి పట్టణ, మండల పరిధిలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ప్రథమస్థానం పొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ సహకారంతో సేవా కార్యక్రమాల్లో మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తన వంతు బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు తెలిపారు. ప్రతినెలా మంగళగిరి పిరమిడ్ ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో సభ్యులకు ధ్యానం-సత్సంగం నిర్వహణతో పాటు వార్షికోత్సవం సందర్భంగా సభ్యుల్లో సీనియర్ సిటిజన్లను సముచిత రీతిన సత్కరిస్తామన్నారు. సభ్యుల పుట్టిన రోజు, పెళ్లిరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సభ్యులు ఇతరత్రా తగిన గుర్తింపు పొందిన సందర్భంలో సముచిత రీతిన అభినందన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆహ్లాదం కోసం మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు విహారయాత్రకు వెళ్లడం, సభ్యులకోసం ప్రతియేటా హెల్త్ క్యాంప్ నిర్వహణ, ప్రతియేటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం, అలాగే ముఖ్యమైన పర్వదినాల్లో గెట్ టు గెదర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా సందర్భాల్లో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు కార్యకలాపాల నిర్వహణతో పాటు వాకింగ్ ప్రాధాన్యతను తెలియజేస్తూ మంగళగిరిలో ఆసక్తిపరులను అసోసియేషన్ లో చేర్పించి ఆరోగ్యవంతమైన మంగళగిరి నిర్మాణంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు.

# పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

**- గుంటూరు డిఇఓ**




**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గుంటూరులోని పరీక్షా భవన్ నందు కౌశల్ జిల్లాస్థాయి విజేతల బహుమతుల ప్రధానోత్సవంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక అన్నారు. పోటీతత్వం తోనే ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికి కౌశల్ పరీక్షలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులలో ప్రశ్నించే తత్వం, దేశ పురోగతికి ఆవిష్కరణలను అభివృద్ధి చేయడం, సృజనాత్మకత వారి భవిష్యత్తు విజయాలకు పునాదిగా కౌశల్ పరీక్షలు ఉపయోగపడతాయి అన్నారు. గుంటూరు జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ ఎం. సురేష్ కుమార్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతిలో విద్యార్థులకు క్విజ్, పోస్టర్, రీల్స్ తయారీ అనే అంశాలపై పాఠశాల స్థాయి, జిల్లా స్థాయి ఆన్లైన్ పోటీ పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లావ్యాప్తంగా 610 మంది పరీక్ష రాయగా ఆరుగురు ప్రథమ, ఆరుగురు ద్వితీయ బహుమతులు పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్విజ్ విభాగంలో ప్రథమ బహుమతి అంకిరెడ్డిపాలెం కి చెందిన షేక్ రషీద్, వంగిపురం కు చెందిన సి.హెచ్. మనోహ మాచవరం కు చెందిన షేక్ నస్రీన్ పొందారు. ద్వితీయ బహుమతి ప్రతిపాడు కు చెందిన ఏ వెంకట తనుజ, కాకుమాను కు చెందిన పి. ప్రియాంక, ఎం. కీర్తన పొందారు. పోస్టర్ విభాగంలో ప్రథమ బహుమతి అత్తోట కు చెందిన బి అమూల్య, కాకుమాను కు చెందిన కే . విలియం బాబు పొందారు. ద్వితీయ బహుమతి ముట్లూరు కు చెందిన టి వాసవి, సంగం జాగర్లమూడి కి చెందిన ఎం శ్రీవిద్య పొందారు. రీల్స్ విభాగంలో వేములూరిపాడు కు చెందిన సయ్యద్ ఖాసిం, గోగులమూడి కి చెందిన మహి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, ఉపవిద్యాశాఖ అధికారి యేసు రత్నం విజేతలకు ప్రథమ బహుమతి 1500, ద్వితీయ బహుమతి వెయ్యి రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాఠశాల కో ఆర్డినేటర్లు శాంతి ప్రియ, రామాంజనేయులు, రవీంద్రబాబు, నిర్మల, బాలకృష్ణ, యుగంధర్ పాల్గొన్నారు.

# నరసరావుపేట ఏఆర్ టి కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** హెచ్ఐవి ఎయిడ్స్ రోగుల పట్ల ఉత్తమ సేవలు అందించినందుకు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యా లను పూర్తి చేయడంలో పల్నాడు జిల్లా నరస రావుపేట ఏఆర్ టి కేంద్రానికి జాతీయ స్థాయి లో ఉత్తమ పురస్కారం లభించింది. ఈ సంద ర్భంగా విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షే త్రంలో ఈ పురస్కారని డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ డే 25 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె నీలకంఠ రెడ్డి పల్నాడు జిల్లా నరసరావు పేట ఏ ఆర్ టి కేంద్రం లో పనిచేసే డాక్టర్ శారద కి బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి మాట్లాడుతూ గత ఏడాది ఉత్తమ పనితీరు కనబరించినందుకు గాను పల్నాడు జిల్లా నరసరావుపేట ఏఆర్ టి కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కా రం లభించింది అని చెప్పడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశిం చిన లక్ష్యాలను జిల్లా లో పూర్తి స్థాయిలో అమ లు చేస్తున్నామని చెప్పడం జరిగింది. జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకున్న నరసరావుపేట ఏఆర్ టి సిబ్బందినీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బందినీ అభినందిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా లె ప్ర సి ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మాధవి లత, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది,ఏర్ టి సిబ్బంది పాల్గొన్నారు.

# జననీ మిత్ర యాప్ తో గర్భిణీ స్త్రీల సంరక్షణ

– మెటర్నల్ హెల్త్ జేడీ డాక్టర్ సతీష్ – జననీ మిత్ర యాప్ పై ఏఎన్ఎం, ఆశాలకు అవగాహన





**మంగళగిరి, మేజర్ న్యూస్:** జననీ మిత్ర యాప్ తో గర్భిణీ స్త్రీల సంరక్షణ కు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెటర్నల్ హెల్త్ జేడీ డాక్టర్ సతీష్ అన్నారు. నగరంలోని ఇందిరా నగర్ యూపీహెచ్సీలో ఏఐ అండ్ మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్, ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ రూపొందించిన జననీ మిత్ర యాప్ పై సోమవారం ఏఎన్ఎంలు, ఆశాలకు అవగాహన కల్పించారు. ఇందిరా నగర్, మార్కండేయ కాలనీ, కుప్పరావు కాలనీలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశాలు హాజరై యాప్ పై శిక్షణ పొందారు. యాప్ లో గర్భిణీల ఆరోగ్యం, మందుల వివరాలు, గర్భిణీ మహిళ తీసుకున్న పోషకాహారం విలువలు, ప్రభుత్వ ప్రయోజనాలు వంటి వివరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనే విషయాలపై వారికి మెటర్నల్ హెల్త్ జేడీ డాక్టర్ సతీష్ అవగాహన కల్పించారు. జననీ మిత్ర యాప్ ద్వారా గర్భిణీ స్త్రీలు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలని సమాచారంతోపాటుగా వారి సంరక్షణ కోసం కావాల్సిన సమాచారం, సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ శిరీష, డీపీఎమ్ఓ డాక్టర్ కే సుజాత, డీపీహెచ్ఎన్ఓ డాక్టర్ ప్రియాంక, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఏఐఎం ఫౌండేషన్ అండ్ ఏఐజి హాస్పిటల్ ప్రతినిధులు సూర్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం దృష్టికి మరాఠా ప్రజల సమస్యలు

**– ఏపీ మరాఠా రాష్ట్ర సంఘం –అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ**

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** టిడిపి ప్రధాన కార్యాలయం మంగళగిరి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 8 లక్షల మంది మరాఠా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఏపీ మరాఠా రాష్ట్ర సంఘం –అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ సవివరంగా వివరించడం జరిగిందని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మరాఠా సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సమావేశంలో మరాఠా వెంకట్ సోమాజీ, వసంత రావు జాదవ్ , దీపక్ పవార్, సాయిరాజ్ తదితర మరాఠా నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో కొత్తగా రూపుదిద్దుకున్న

# కోడెల శివప్రసాదరావు స్టేడియం

– స్టేడియాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని సత్తెనపల్లి రోడ్డులో ఉన్న కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కోడెల శివప్రసాదరావు స్టేడియం పూర్తిగా అస్త వ్యస్తంగా, అభివృద్ధికి దూరంగా మారిపో యింది. ఇక్కడ క్రీడా మైదానం గుంతలతో నిండి, గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్టేడియాన్ని పూర్తిగా శుభ్రం చేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాం. క్రీడాకారుల సౌలభ్యం కోసం కొత్త వాష్‌రూమ్స్ నిర్మించాం. ఇక ఈ స్టేడియం రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మారింది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆర్.వి.ఆర్‌లో "రూపజ్ఞ -2026"

# ప్రోటోటైప్ ఛాలెంజ్

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** తమ కళాశాలలో 7 జనవరి 2026న, "రూపజ్ఞ 2026" నేషనల్ లెవెల్ ప్రోటోటైప్ ఛాలెంజ్ క్రార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు, దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధన, నూతన ఆవిష్కరణలకు ఇది మంచి వేదిక కానుందని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల సిబ్బందితో కలిసి "రూపజ్ఞ-2026" పోస్టర్‌ను మరియు ఆన్‌లైన్ నమోదు కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. RJ E-NEST (RVR & JCCE STP Foundation) ఆధ్వర్యంలో, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బయోమెడికల్, అగ్రిటెక్, మూడు విభాగాల్లో జరుగనుందని, విద్యార్థులు సామాజిక ప్రయోజనాలతో కూడిన ప్రోటోటైపులు రూపొందించే ఈ వేదికలో విజేతలకు 1 లక్ష రూపాయల వరకు నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. అలాగే ఉత్తమ ప్రాజెక్టులకు కళాశాల ITBI నుండి DST నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందించనున్నట్లు వారు వెల్లడించారు. యువతలోని ప్రతిభను వెలికితీసి దేశ అభివృద్ధికి దోహదపడే స్టార్టప్‌లు, టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లకు దారి తీసే ఈ ప్రోటోటైప్ ఛాలెంజ్ ఎంతో ప్రయోజనకరమని కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు కళాశాల ప్రత్యేక వెబ్‌సైట్ https://rvrjcce.ac.in/rjenest/rupajna.html ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, డా.ఎమ్.వి.పి. చంద్రశేఖరరావు, డా.శోభా, డా.ఆర్.ఆఫీజ్ బాషా, డా.సజ్జా రాధిక, డా.ముద్దు ఆలపర్తి తదితరులు కలరు.



# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

– ప్రభుత్వ మహిళా కళాశాలలో సదస్సు




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు లోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో సోమవారం. మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి రమేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకొని మీ బంగారు భవిషత్ ని నాశనం చేసుకోవద్దు అని అన్నారు, చదుకునే వయస్సులో అనేక రకాలైన చెడు వ్యసనాలకు బానిసై తరవాత జీవితాన్ని చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. 25 సంవత్సరాలు మీ కెరీర్ మీద దృష్టి పెడితే తరవాత 60 సంవత్సరాలు గొప్పగా జీవితాన్ని కొనసాగించుకోవచ్చని సూచించారు. విద్యార్థులు అందరూ చదువు మీద దృష్టి పెట్టాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రత్యేక అతిథులు గుంటూరు జిల్లా ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ ఎం సునీల్ బాబు గంజాయి, ఇతర ప్రమాదకరమైన డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటివి మీ చుట్టుపక్కల వారు విక్రయించినా, వాడుతున్నట్లు తెలిసినా తక్షణమే పోలీస్ వారికీ లేదా 1972 కి సమాచారం అందిస్తే పూర్తి స్థాయిలో అరికడతారు అని అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పాటుపడాలని ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం నార్కోటిక్ డ్రగ్స్ సేవించినా సరఫరా చేసినా నేరమే అని సంబంధిత సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో యుక్తవయసులోనే అనారోగ్యానికి గురౌతున్నారని, మాదక ద్రవ్యాలకు బానిసలు కారాదు" అని యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలను సేవించి చెడు మార్గంలో పయనించడం వలన తమ భవిష్యత్తుకు, తమ కుటుంబాలకు, సభ్య సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేఎంఎస్ శైలజా రాణి మాట్లాడుతూ ప్రతిఒక్కరు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ లక్షసాధన కొరకు కృషి చెయ్యాలని, క్రమశిక్షణతో మెలగాలని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, ఎవరైనా సేవిస్తున్న, సమాచారాన్ని పోలీస్ వారికి తెలియజేయాలి అని కోరారు. కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బీ రమేష్, %వా% జాకబ్ రాజు, విజయ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఈగల్ క్లబ్ మెంబెర్స్ డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ బి లత, గుంటూరు ఈగల్ పోలీసులు, కళాశాల ఉపాధ్యాయులు , విధ్యార్థులు పాల్గొన్నారు.

## త్రో బాల్ కు ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గంలోని నూతక్కి గ్రామంలో ఈనెల 12, 13 వ తేదీల్లో జరుగు డివిజనల్ లెవెల్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభా దేవి తెలిపారు. పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు. ఎంపికైనారని, ఈ నెలలో జరుగు డివిజనల్ లెవెల్ టోర్నమెంట్లో పాల్గొంటారని హెచ్ఎం శోభా దేవి తెలిపారు.

## సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్స్ తీర్చాలని వినతి




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పెదకూరపాడు బ్రాంచ్ నందు నిరసన తెలిపారు.సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేశారు. సీఈవో శివకుమార్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫణిదం సీఈఓ శ్రీనివాసరావు జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ గుడిపూడి సీఈవో జాన్ సైదా, తాళ్లూరు సీఈఓ శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో రషీద్ జాయ్ ప్రతిభ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాల్లో కూడా రాణించినపుడే వ్యక్తిత్వ వికాసానికి అవకాశం ఉంటుందని పలువురు పేర్కొన్నారు. అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రషీద్ జాయ్ ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహించిన గుంటూరు జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ప్రతిభ కనబర్చి ప్రథమంగా నిలిచినాడు. ఈనెల 27 న తిరుపతి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. పదవ తరగతి విద్యార్థి రషీద్ జాయ్ ను మరియు గైడ్ గా వ్యవహరించిన బోటనీ లెక్చరర్ శాంతిప్రియ ను పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి రామచంద్ర రావు అభినందించారు. ఈ ఏడాది పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ మరియు ఇతర కో కరిక్యులర్ రంగాల్లో కూడా రాణించడానికి ఉపాధ్యాయులు విశేష కృషి చేస్తున్నారని వ్యాయామ అధ్యాపకుడు సంజీవరెడ్డి ప్రశంసించారు. రిటైర్డ్ లెక్చరర్ గంగాధర రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్నచోట ప్రగతి ఉంటుందని తెలిపారు. మా పాఠశాల విద్యార్థులలో విజ్ఞానదాయక శక్తి సామర్థ్యాలు పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు రూపొందించి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం అని వృక్షశాస్త్ర అధ్యాపకురాలు శాంతిప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ పార్వతి, చంద్రమౌళి, ధర్మరాజు, అరుణ, అనుపమ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన B.Tech విద్యార్థులు యశ్వంత్ సాయి, వాసు కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు పరామర్శించారు. వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం, ములకలూరు గ్రామం. ఇళ్ల వద్దకు జీవీ వెళ్లి సోమవారం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ దురదృష్టకర సంఘటన పట్ల తన విచారం తెలియజేశారు. జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పి.జి.ఆర్.ఎస్ కు 351 అర్జీలు





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో 351 అర్జీలు అందాయి. సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతి అర్జీని విధిగా పరిశీలించి తగిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అందిన వినతులలో కొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గుంటూరు పట్టణం మారుతీనగర్ కు చెందిన షేక్ మదర్ సాహెబ్ వృధాప్య పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. గుంటూరు పట్టణం రామిరెడ్డినగర్ కు చెందిన షేక్ ఖైరణ్ అప్కస్ ద్వారా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గుంటూరు పట్టణం రెడ్డి పాలెంకు చెందిన జి.నిర్మాల దేవి తనకు ఇంటిని మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన తిరుపతమ్మ అర్జీని సమర్పిస్తూ ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.తాడికొండ మండలం బండారుపల్లికి చెందిన జాల ఏసయ్య వికలాంగుల పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. గుంటూరు పట్టణం కొండయ్య కాలనీకి చెందిన జజ్జరి రమణ వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.కొలిపర మండలం అత్తోటకు చెందిన ఎస్.పిచ్చయ్య రీ సర్వే చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి - డాక్టర్ ప్రియాంక



**తెనాలి మేజర్ న్యూస్ :** శీతాకాలంలో ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ రుతువులలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె వివరించారు. చలి ఆరోగ్యం పై చాలా ప్రభావాన్ని చూపుతాయన్నారు. శీతాకాలంలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, వైరల్ జ్వరాలు, ఆస్తమా, చర్మం పొడిబారడం ఎక్కువగా వస్తాయన్నారు. చలికాలంలో తేమశాతం బాగా తగ్గిపోవడంతో చర్మం పొడి బారిపోతుందన్నారు. పెదవులు, చెంపలు చిట్లిపోవడం, కాళ్లు చేతులలో పగుళ్లు రావడం, దురద తోడవడం వంటి సమస్యలు వస్తాయన్నారు. పొడి బారిన చర్మానికి మాయిశ్చరైజర్ క్రీములు, కొబ్బరి నూనె వంటివి లేపనం చేయాలన్నారు. దాహం వేసినా, వెయ్యకపోయినా నీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు. గోరువెచ్చ నీటితో స్నానం చేయాలన్నారు. చలికాలంలో రక్తనాళములు, సిరలు, ధమనులు సంకోచించి బీపీ పెరిగి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చలికి కీళ్లు బిగుచుకుపోయి కదలికలు కష్టంగా ఉంటాయని, దానిని నివారించేందుకు కీళ్లను తరచూ కదిలిస్తూ ఉండాలన్నారు. చలికాలం జీర్ణశక్తి మందగిస్తుందని కూరగాయలు, పండ్లు, తీసుకుంటు క్రొవ్వులు, పాల ఉత్పత్తులు, మాంసం తక్కువగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తులు ఆస్తమా రోగులు మంచు పడే సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. తెల్లవారుఝామున పొగమంచు ఎక్కువగా ఉంటుందని, సూర్యోదయం తర్వాతనే నడవడం, వ్యాయామం చేసుకోవాలన్నారు. చలి నుండి రక్షణ పొందడానికి ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మాస్కులు, మఫ్లర్లు వాడాలన్నారు. శీతాకాలంలో ఋతువులలో వ్యాధులతో బాధపడే పడేవారు సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక సూచించారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి అందె బాలచంద్రమౌళి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీ మాజీ చైర్మన్ పాతూరి జన్మదిన వేడుకలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర ఫోటో కాల్ ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్మన్ పాతూరి నాగభూషణం జన్మదిన వేడుకలు మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి శివాలయం సెంటర్లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేకును బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో కలసి పాతూరి నాగభూషణం కట్ చేశారు. కూటమి కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడారు. పాతూరి నాగభూషణం జన్మదినోత్సవ సంబరాలు ఇంత జనం మధ్య చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయం, గో సేవ, దైవ సేవ అవే పరమార్ధంగా భావించి వాటి కోసమే జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మాకు పరిచయం అవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 15 రోజులు పాటు రాయలసీమ నుంచి శ్రీకాకుళం వరకు చేయబోయే అటల్ మోడీజీ సుపరిపాలన యాత్రకు బస్సు అందజేసిన పాతూరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మ ప్రచారక్, మాజీ సర్పంచ్ పాతూరి సుధారాణి, గోమాత- గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, కూటమి నాయకులు అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, గడ్డిపాటి సాంబశివరావు, యువరాణి, వాసం శ్రీనివాసరావు జవ్వాది అమ్మయ్య చౌదరి, జీ సాంబశివరావు, మురళి తదితరులు పాల్గొన్నారు. కాగా తొలుత భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం వద్ద అటల్ మోడీజీ సుపరిపాలన యాత్ర చేయబోయే బస్సు కు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శనివారం ఘనంగా డి. ఫార్మసీ, బి. ఫార్మసీ మరియు ఫార్మాడి కోర్స్ లో మొదటి సంవత్సరం లో చేరిన విద్యార్థులకు తమ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం అధ్యక్షత వహించి తమ కళాశాల యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన వివిధ మౌలిక వసతులను వినియోగించుకొని ఉత్తమ ఫార్మసీ నిపుణులుగాను / పౌరులు గాను ఎదగాలని అన్నారు. ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి. సీతా రామయ్య గారు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు సాంకేతిక విద్య తోపాటు ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ లాంటి కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ పై అవగాహన పెంపొందించు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు తమ జూనియర్స్ కు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. చైర్మన్ శ్రీ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, విద్యార్థులకు తమ అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, అధ్యాపకులు శ్రీమతి ఎల్.వి.కే.ఎస్. జ్యోత్స్న, శర్మాస్ శ్రీ షేక్ షకీలా, శ్రీ రేఖ, నాగసురేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ కార్యాలయం ఎదుట ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల బైఠాయింపు




**మంగళగిరి, మేజర్ న్యూస్:** తమకు రావాల్సిన రాయితీలను విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీఐఐసీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఏపీలో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రావలసిన రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలోని ఏపిఐఐసి కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు రాయితీలు విడుదల చేసేదాకా ఇక్కడ నుంచి కదిలేది లేదని బైఠాయించారు.మాకు న్యాయం జరగాలని, మా నిధులు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. ఏపీలో 2013లో ఎస్సీ సబ్ ప్లాన్,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేసినప్పటికీ ఆ చట్టాన్ని పూర్తిగా నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో వెయ్యి కోట్లకు పైగా రాయితీల కోసం నిధుల విడుదల చేసినప్పటికీ ఈ చట్టం ప్రకారం ఈ వర్గాలకు రాయితీలు ఇవ్వలేదన్నారు. ఆర్టీసీ బస్సులకు రూ.56 కోట్లు కేటాయించారని, ఆ నిధులు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. ఎనిమిది వేల మంది పారిశ్రామికవేత్తలు గత నాలుగు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతుంటే ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లుగా లేదన్నారు. రాయితీలు విడుదల చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని, ఆ చావేదో ఇక్కడే చస్తామని వారు భీష్మించుకొని కూర్చున్నారు.ఏపీఐఐసి గేట్లు మూసివేసి రోడ్డుపైనే బైఠాయించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశ్రమల శాఖ మంత్రులు టి జే భరత్, కొండపల్లి శ్రీనివాస్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్, డైరెక్టర్ శుభమన్ బన్సాల్ తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మెగా పరిశ్రమలకు వందల కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ ఎస్టీలలో 90 శాతం మందికి విడుదల చేయలేదని వారు విమర్శించారు. 15 మెగా పరిశ్రమలకు రూ.500 కోట్లు వరకు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఏపీ జేఏసీ నాయకులు అనార్ బాబు, రాజశేఖర్, కారేం సత్యనారాయణ, కారం సత్య,, త్రిమూర్తులు, చిన మౌలాలి, నాగ కుమార్, వి భక్తవత్సలం లు మహిళా నాయకులు సత్య, నాగలక్ష్మి,, మేరీ, మరియమ్మ, నయోమి,బి కుమారి, సునీత,కావ్య, సత్యబాయి తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ ఉద్యమానికి అమలాపురం నుంచి వచ్చిన కారేం సత్యనారాయణ,సత్య దంపతులు గత ఐదు రోజుల క్రితం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ రామ లింగరాజు జేఏసీ నాయకులతో చర్చలు జరిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తెలియజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన చట్టాన్ని ఉప సంహరించాలి

- ప్రజాసంఘాల డిమాండ్
- వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ప్రజాసంఘాల నిరసన
- విత్తన చట్టం ప్రతులు దగ్ధం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్ కే యం పిలుపులో భాగంగా మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ రైతంగానికి, వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే , కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన చట్టం 2025ను దేశవ్యాప్తంగా యావత్ రైతాంగం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను ద్రోహం చేసి, రైతులకు వ్యతిరేకంగా ఉన్న సీడ్స్ బిల్లు 2025 ను తీసుకురావడం ను సంయుక్త కిసాన్ మోర్చా పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఈ చట్టం తీసుకురావడం విత్తన స్వాలంబనను దెబ్బతీయటమేననీ అన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దోపిడీని కొనసాగించేందుకే ఈ చట్టం తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. దీనివలన ఉత్పత్తి ఖర్చులను పెంచడమే కాక, వ్యవసాయ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన చట్టం వలన భారతదేశ విత్తన రంగంపై, బహుళ జాతి సంస్థల కార్పొరేట్ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి దారితీస్తుందన్నారు. ఆహార భద్రత, విత్తన స్వాలంబన రాష్ట్రాల హక్కులను తీవ్రంగా దెబ్బతీసే ఈ విత్తన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమా ండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివ నాగరాణి, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, రాజధాని రైతు సంఘం నాయకులు ఈశ్వర రెడ్డి, రైతు నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, వీరాస్వామి, బక్కి రెడ్డి, ఎన్ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనులపై అధికారులతో సమావేశం



దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆదేశాల మేరకు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో చేపట్టవలసిన పలు రైల్వే అభివృద్ధి పనులపై ప్రముఖ రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేశ్నా సేన్ ని, అడిషనల్ డివిజినల్ రమేష్ ని, అలాగే డివి3జనల్ కమర్షియల్ మేనేజర్ వినయ్ కాంత్ ని కలిసి గురజాల, పిడుగురాళ్ల, సావల్యాపురం, వినుకొండ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం అవసరమైన సౌకర్యాలు, స్టేషన్ అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులపై వివరంగా చర్చించారు. స్టేషన్లలో అవసరమైన వేటింగ్ హాళ్లు, టాయిలెట్లు, ప్లాట్‌ఫార్మ్ విస్తరణ, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు, షెల్టర్లు, ఇతర అత్యవసర సౌకర్యాలపై సమర్పించిన వినతులను రైల్వే అధికారులు సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో రైల్వే సేవల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు ఈ సమావేశం మరొక కీలక ముందడుగుగా నిలిచింది.

# అనాథాశ్రమ పిల్లలకు అమృత హెల్త్ స్కీమ్
# జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ గుర్తింపు పొందిన అనాథాశ్రమాల్లో నివసిస్తున్న అనాథ పిల్లల సంక్షేమం దృష్ట్యా డా.ఎన్టీఆర్ వైద్యసేవ / అమృత హెల్త్ స్కీమ్ ను అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అమృత హెల్త్ కార్డులను చిన్నారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన 39 మంది లబ్ధిదారులకు ప్రత్యేక అమృత హెల్త్ కార్డులు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. డా. ఎన్టీఆర్ వైద్యసేవ గుర్తింపు పొందిన నెట్వర్క్ ఆసుపత్రుల్లో పూర్తిగా నగదు రహిత (క్యాష్లెస్) వైద్యం అందుతుందని, మొత్తం 3257 శస్త్రచికిత్సలు / చికిత్సా విధానాలకు అర్హత ఉందన్నారు. సంబంధిత అనాథాశ్రమాల ద్వారా సరళమైన రిఫరెల్ విధానం ఉంటుందని చెప్పారు.లబ్దిదారులకు సమయాను కూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనాథాశ్రమాల్లోని అనాథ పిల్లలకు ఉచితంగా అధునాతన వైద్యం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. వివరాలు, సహాయం కోసం గుంటూరు జిల్లా డా. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయాధికారిను సంప్రదించవచ్చని సూచించారు. అనాథ పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి పథకాల్లో అమృత్ ఆరోగ్య పథకం ఒకటని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డా. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ పాల్గొన్నారు.

# విత్తన చట్టం ఉపసంహరించాలి



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** రాష్ట్రాల హక్కులను అణగదొక్కే ఆహార భద్రతను మరియు విత్తన స్వావలంబనను నాశనం చేసే 2025 విత్తన చట్టాన్ని ఉపసంహరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అత్తోట యాదవ పాలెంలో బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ భారత విత్తన రంగం పై బహుళజాతి సంస్థలు కార్పొరేట్ ఆధిపత్యం నెలకొల్పుకోవడానికి తీసుకొచ్చిన ప్రతికూల చట్టం అన్నారు. ఇది ఆహార భద్రతను వింతైన స్వావలంబన, రాష్ట్రాల హక్కులను అణగదొక్కేదని ఆయన పేర్కొన్నారు. పంటలను సంస్థల మార్కెట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని రైతులు దీనిని వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని కోరారు. దేశ బోయిన నాగపునేశరావు తులిమిలి బసవ శంకర్రావు నాగేశ్వరరావు శ్రీనివాసరావు కోటేశ్వరరావు దూళ వినయ బుచ్చయ్య లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు
# తెలుసుకోవడమే వందరోజుల కార్యక్రమం




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కార్యకర్తను పరామర్శించి గ్రామ సమస్యలను తెలుసుకొని పరిష్కరించుకునేందుకే ఈ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం చేపట్టామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సోమవారం లగడపాడు గ్రామంలో సీనియర్ నాయకులు వట్టికూటి శివ శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇంటింటికి తిరిగి పర్యటించారు.మండల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామస్తుల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.వంద రోజులు పూర్తయ్యలోపు గ్రామాల్లో ఉన్న సమస్యలు గుర్తించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో శ్రీ లీల, ఏవో కృష్ణయ్య, విద్యుత్ ఏఈ రామకృష్ణ,వట్టికూటి శివరామకృష్ణయ్య సచివాలయ సిబ్బంది గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** సిఐటి అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నంది వెలుగులో ఇంటింటికి తిరుగుతూ కార్మికులకు, రైతులను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశాయని అన్నారు. ఈ విధానాలపై చర్చించేందుకు, భవిష్యత్ పోరాటాలు రూపొందించేందుకు విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 4న జరిగే బహిరంగ సభలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఏవియన్ కుమారి, నాయకులు విమల, నాగజ్యోతి, కళ్యాణి, నవ్య, రాజకుమారి, లక్ష్మి పెద్దలు పాల్గొన్నారు.

# పీఎంతోపరీక్షాపే చర్చకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ షురూ



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో నేరుగా జరిగే ప్రత్యేక కార్యక్రమం పరీక్షాపే చర్చ తొమ్మిదవ ఎడిషన్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పల్నాడు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రారంభించాలని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ సూచించారు. 2026 జనవరి 11 వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లోని 6 నుండి 12 తరగతులు చదివే విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నమోదు చేసుకోవాలని సూచించారు. 8-12-2026, సోమవారం నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లోని మున్సిపల్ బాలుర పాఠశాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి చంద్రకళ, విద్యాశాఖ అధికారి సుభాని, ఏఎంఓ పూర్ణచంద్రరావు, ఎంఈఓ - 1 ఏసుబాబు, ఎంఈఓ ు 2 నాగేశ్వరరావు, డైట్ అధ్యాపకులు , పల్నాడు జిల్లా పరీక్ష పే చర్చ నోడల్ అధికారి నాగదుర్గ పాల్గొన్నారు.

## లయోలా విద్యార్థులకు అమృత ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్ కృత్తిక శుక్లా



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద గల ప్రేమ నివాసంలోని చిన్నారులకు అమృత ఆరోగ్యశ్రీ కార్డులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సోమవారం అందజేశారు. అనాధ నిరాశ్రయుల కోసం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని విస్తరించి వారికి ఉచిత వైద్యం అందించే దిశగా జిల్లాలోని శిశుగృహ సంరక్షణ కేంద్రాల్లోని 45 మంది అనాధ పిల్లలకు అమృత ఆరోగ్యశ్రీ కార్డులను కలెక్టర్ కృతికా శుక్లా అందజేశారు. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో లయోలా సిస్టర్ కవిత ,అధికారులు పాల్గొన్నారు.

## 12న డిఫెన్స్ పెన్షన్ ఔట్ రీచ్ కార్యక్రమం

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** డిఫెన్స్ పెన్షన్ ఔట్ రీచ్ కార్యక్రమం ఈ నెల 12వ తేదీన జరుగుతుందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్. గుణశీల తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిస్టం ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్ రక్ష (స్పర్ట్) అవగాహని కార్యక్రమం సికింద్రాబాద్ సి.డి.ఎ ద్వారా బాపట్ల కొత్త బస్ స్టాండ్ దగ్గర టిటిడి దేవస్థాన కళ్యాణ మండపంలో 12వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు, కుటుంట పెన్షనర్లకు (స్పర్ట్) సంబంధించిన ఫిర్యాదులు, ప్రశ్నలు రక్షణ ఖాతాల విభాగం అధికారులు, సిబ్బంది పరిష్కరిస్తారని చెప్పారు. పెన్షనర్లు మాన్యువల్, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను కూడా సమర్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో ఆర్మీ రికార్డ్స్ నుండి సంబందిత అధికారులు అందుబాటులో ఉంటారని, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలో నివసిస్తున్న రక్షణ శాఖ పెన్షనర్లు అందరూ తమ ఒరిజనల్ మిలిటరీ డిశ్చార్జ్ సర్టిఫికేట్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్, పెన్షన్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, తమ కుటుంబ సభ్యుల వివరములు, తమ పెన్షన్ కు లింక్ చేసిన మొబైలు తీసుకొని రావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమె సందేహాలను, ఫిర్యాదులను నివృత్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 0863-2225853, 8688817827 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## రైతు అవసరాల మేరకే యూరియా సరఫరా

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలో. రబీ సీజన్లో సుమారు 20వేల ఎకరాల్లో సాగుతున్న నేపథ్యంలో రైతుల అవసరాలు మేరకే యూరియాను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. పంటల వారీగా ప్రణాళిక ప్రకారం ఏపీ మార్కెట్ కి పంపడం జరిగిందని, రైతు అవసరాల మేరకు యూరియానుఅందించడం జరుగుతుందన్నారు. రైతాంగానికి అవసరమైన యూరియా. నిల్వలు జిల్లాలో సరిపడా ఉన్నాయని ఏపీ మార్కెట్ జిల్లా మేనేజర్ రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు కు తెలియజేసినట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు .రైతు సోదరులు ఇబ్బందులను ఎదుర్కోకుండా ఈ పంట నమోదు ,పాస్ పుస్తకం. కలిగినటువంటి రైతులకు ప్రాధాన్యతతో వ్యవసాయ శాఖ సిబ్బంది సమక్షంలో. యూరియా అందించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు

## మాచవరం ఎంపీపి మరణం పార్టీకి తీరని లోటు. మాజీ ఎంఎల్ఏ కాసు మహేష్ రెడ్డి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం ఎంపిపి దారం అంబుల్లమ్మ మృతి వైసిపి పార్టీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఏ కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఎంపిపి పెద్ద కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్స్ టీజీవీ కృష్ణారెడ్డి ఎంపిపి చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దు ప్రసాద్,సుబ్బారెడ్డి,పిచ్చిరెడ్డి, కే .వి,మండల యూత్ కన్వీనర్ ముండ్లపాటి చిన్న ఆంజనేయులు,జిల్లా కార్య దర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, నియోజకవర్గ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాబట్టి కిషోర్, సర్పంచులు రాగిడి నరేష్, దొండేటి కృష్ణారెడ్డి, అలవాల స్వామి, పెరుగు రోసయ్య, కనకా రెడ్డి,ఎంపీటీసీలు మద్దు అనురాధ కృష్ణంజనేయులు, యం.మంగమ్మ శివరామయ్య, చుక్కా. సువార్తమ్మ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహ్మద్ జానీ,షేక్ మాబు,వి.రామిరెడ్డి,లక్ష్మీనారాయణ, స్వామి, రవి కాసులు, లక్ష్మీ కాంతం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదార్ల రక్షణ కోసం ఏపీ రెరా నిబద్ధతతో పనిచేస్తుంది




ఏపీ రెరా ఛైర్ పర్సన్ ఆరే శివారెడ్డి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత మరియు వినియోగదార్ల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) నిబద్ధతతో పనిచేస్తుందని ఏపీ రెరా ఛైర్ పర్సన్ ఆరే శివారెడ్డి తెలిపారు. సోమవారం రాయపూడిలోని సిఆర్డిఏ కార్యాలయం ఎదుట నాలుగవ బ్లాకులో ఎపి రెరా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ రెరా ఛైర్ పర్సన్ ఆరే శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి రియల్ ఎస్టేట్ ఏజెంట్, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో స్థలాలు, అపార్ట్మెంట్లు లేదా భవనాల అమ్మకం, కొనుగోలు లేదా మార్కెటింగ్ వ్యాపారంలో పాల్గొనడానికి ముందు తప్పనిసరిగా ఏపీ రెరా అధికారిక వెబ్ సైట్ www.rera.ap.gov.in ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రాజెక్టుల నమోదు కోసం సూచించిన పత్రాలను వివరాలను అందించిన వెంటనే నిర్దేశిక కాల పరిమితిలో అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ ( నియంత్రణ అభివృద్ధి) చట్టం ద్వారా ఇంటి కొనుగోలు దారులకు సురక్షితమైన, నమ్మకమైన, పారదర్శకమైన స్థిరాస్తి లావాదేవీలు అందించబడ తాయన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంలోని వ్యాపారులకు, లేఅవుట్లో స్థలాలు, అపార్ట్మెంట్లో ప్లాట్లు కొనుగోలు దారులకు రెరా అథారిటీ, అధికారులు స్నేహపూర్వక వాతావరణం లో అవసరమైన సహకారం అందిస్తుంద న్నారు. స్థిరాస్తి వ్యాపారుల మోసపూరితమైన వాగ్దానాలపైన వినియోగదారులు రెరా కు ఫిర్యాదు చేస్తే విచారించి సత్వరమే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రియల్ ఎస్టేట్ ( నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం పై రియల్ ఎస్టేట్ రంగంలోని స్టేక్ హోల్డర్స్ కు విస్తృత స్థాయిలో అవగాహన కోసం ఏపీ రెరా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రతినెల ఒక జిల్లాలో 2025 డిసెంబర్ పది నుంచి 13 జిల్లాలలో 2026 డిసెంబర్ వరకు నిర్వహించనున్నామని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమ తిరుపతి జిల్లా నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. స్థిరాస్తి రంగంలోని వ్యాపారులు వారి వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని, సాధ్యం కాని హామీలను ఇచ్చి మోసపూరితంగా వ్యవహరించరాదని సూచించారు. ఏపీ రెరా డైరెక్టర్ కె నాగ సుందరి మాట్లాడుతూ రాష్ట్రంలో జనవరి 2025 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టు నమోదు కోసం 1011 దరఖాస్తులు అందగా వాటిలో 731 కి అనుమతులు మంజూరు చేశామన్నారు. ఏపీ రెరా నూతన పాలకవర్గం ఏర్పడిన గత రెండు నెలల్లో 214 ప్రాజెక్టులు, 27 మార్కెటింగ్ ఏజెన్సీల ఎజెంట్స్ రిజిస్టర్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 500 చదరపు మీటర్లు , 8 యూనిట్స్ కి మించి ఉన్న అపార్ట్మెంట్స్ , అన్ని లేఅవుట్ ప్రాజెక్ట లు నూరు శాతం రెరా లో కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికీ 285 ఫిర్యాదులపై ఆర్డర్స్ జారీ చేయడం జరిగిందన్నారు. రెరాలో ప్రాజెక్టుల నమోదుకు, ఫిర్యాదులు అందించేందుకు అవసరమైన సహకారం కోసం ప్రత్యేకంగా రేరా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ సమావేశంలో ఏపీ రెరా సభ్యులు ఏ. జగన్నాధ రావు, ఎం. వెంకటరత్నం, డి. శ్రీనివాసరావు, యు.ఎస్.ఎల్.ఎన్ కామేశ్వరరావు, జె కులదీప్ పాల్గొన్నారు.

## నువ్వు కంప్లీట్ మాన్ అని చెప్పాల్సింది నువ్వు కాదు ప్రజలు ,ప్రతిపక్షం చెప్పాలి

- ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం తప్పా!
- డాక్టర్ తప్పు చేయకపోతే నీ ప్రభుత్వం ఎందుకు సస్పెండ్ చేసింది!
-డాక్టర్ ని సస్పెండ్ చేస్తూ నీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలని ఎందుకు వ్యతిరేకిస్తున్నావు !
- నరసరావుపేటలో ఇంత మంది అల్లోపతి డాక్టర్లు ఉండగా ఆయుర్వేదం --డాక్టర్ని అల్లోపతి హాస్పిటల్ కి చైర్మన్గా ఎందుకు చేశావు!
- నీకు దమ్ముంటే గత వైసిపి హాయంలో హాస్పిటల్లో అవినీతిని నిరూపించమని - ఛాలెంజ్ లివిసురుతున్నా! గాలిలో గెలిచిన నీవు వాపుని చూసి బలుపు అనుకోవద్దు! - 80 సంవత్సరాల వయసు కాలువ డ్రైనేజ్ క్లీన్ చేస్తుంటే ఎగతాళి చేయడం భావమేనా? - లింగంగుంట భూముల వ్యవహార పరిష్కారం చేయడానికి 5 కోట్ల రూపాయలు అడిగిన నీవు ప్రజా ప్రతినిధివా! మల్లమ్మ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను సంవత్సర కాలంగా బాగు చేయించలేని నీవు నరసరావుపేటలో అభివృద్ధి చేస్తావా?... అరవింద్ బాబు పై విరుచుకుపడిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి...



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఈరోజు స్థానిక గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈరోజు అరవింద్ బాబు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను ఒక కంప్లీట్ మ్యాన్ ని మా నాయకుడు కంప్లీట్ మ్యాన్ అని చెప్పాడు, నువ్వు కంప్లీట్ మాన్ వా? కాదా? అని చెప్పాల్సింది ప్రజలు మరియు ప్రతిపక్ష పార్టీ అని నీకు నువ్వుగా సర్టిఫికెట్ ఇచ్చుకోవడం కాదని ఎద్దేవా చేశారు ! ప్రతిపక్ష పార్టీగా మేము ప్రజా సమస్యల్ని మీడియా ద్వారా మీకు తెలియజేస్తాం! మీకు చేతనైతే సరి చేయి! వ్యక్తిగతంగా దూషణలు దిగటం సరైన పద్ధతి కాదు ! ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ను ఆశా వర్కర్లు చేయిస్తారు, అంగన్వాడీ టీచర్లు కాదు! ఇది కూడా తెలియని నువ్వు ప్రజాప్రతినిధిగా ఎలా ఎన్నికయ్యావు ,అని తీవ్రస్థాయిలో విమర్శించారు! ఒక మహిళ తొడలో బ్లేడ్ గుచ్చుకొని పది రోజులుగా బాధపడుతుంటే ఆ మహిళను సపోర్ట్ చేయకుండా ,ఆ బాధను అర్థం చేసుకోకుండా నిర్లక్ష్యం వహించిన డాక్టర్ని వెనకేసుకొస్తున్నావు ఎందుకు? ఆయన తీసుకునే కమిషన్ లో నీకు వాటా పోతుందనా! మరి డాక్టర్ తప్పు చేయకపోతే నీ ప్రభుత్వం ఎందుకు సస్పెండ్ చేసింది? నీ ప్రభుత్వం ఇచ్చిన సస్పెండ్ ఆర్డర్ ని నువ్వే ఎందుకు వ్యతిరేకిస్తున్నావ్? అని సూటిగా ప్రశ్నించారు! నరసరావుపేట పట్టణంలో ఇంత మంది అల్లోపతి డాక్టర్లు ఉండగా ఒక ఆయుర్వేద డాక్టర్ని తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి చైర్మన్గా ఎందుకు చేశావు? గతంలో కోడెల, కాసు కృష్ణారెడ్డి వంటి నాయకులు కూడా అల్లోపతి డాక్టర్లనే హాస్పిటల్ చైర్మన్గా ఉంచారు. మరి నువ్వు ఆయుర్వేదం డాక్టర్ని తీసుకొచ్చి హాస్పిటల్ కమిటీ చైర్మన్గా ఎందుకు వేశావు ! నీకు స్నేహితుడు కావడం వల్లనేనా? కానీ నువ్వు వేసిన కమిటీ పేద రోగులనుంచి డబ్బులు వసూలు చేస్తుంటే నుంచి నువ్వు నిద్రపోతున్నావా? పేద రోగుల దగ్గర నుంచి డబ్బులు మీరు వసూలు చేసి నిందలు మా మీద వేస్తావా? మా హయాంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ గురించి మాట్లాడావు. నేను చాలెంజ్ చేసి చెబుతున్నాను ,మా హయాంలో ఒక్క రూపాయి అవినీతి జరిగినా, మేము సిద్ధం !నువ్వు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయింది. నీకు దమ్ముంటే ధైర్యం ఉంటే నిరూపించు నీకు ఛాలెంజ్ చేస్తున్నాను? నిన్ను అధికారులు ఎవరూ పట్టించుకునే పరిస్థితి కూడా లేదు !నరసరావుపేట చరిత్రలో నీలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా రావడం దురదృష్టం! కరోనా సమయంలో రెండిసివేర్ ఇంజక్షన్ కి ?60000 తీసుకున్నామని చెబుతున్నావు ,ఇంజక్షన్ ను హాస్పిటల్ లో వచ్చిన పేషెంట్ కి ఇవ్వడం జరిగింది !నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను, ఒక్క ఇంజక్షన్ అయినా గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి బయటికి వెళ్లిందంటే నేను దేనికైనా సిద్ధంమా హాస్పిటల్ లో కరోనాల వైద్యం చేసి ఇంజక్షన్లు ఇచ్చామని చెబుతున్నావు. నాకు కొన్ని నైతిక విలువలు ఉన్నాయి కరోనా సమయంలో మేము హాస్పిటల్ మూసేశాం. మాది ఆర్థోపెడిక్ హాస్పిటల్ కరోనా వైద్యం ఎలా చేస్తాం? ఘోరమైన అబద్ధాలు ఎందుకు మాట్లాడుతున్నావ్ ?అని సూటిగా ప్రశ్నించారు! మేము గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమాన్ని గతంలో వెళుతున్నప్పుడు అక్కడ ఆవు గాయమై ఉంటే ఆవును మేము వెటర్నరీ హాస్పిటల్ తీసుకెళ్లి కట్టు కట్టించి ఆ ఆవుకి సంబంధించిన యజమానిని కూడా పిలిపించి వైద్యం చేసి పంపిస్తే , ఈయన మేము ఆవును చూసి పట్టించుకోకుండా వెళ్ళాము అని చెప్తున్నాడు! పెద్ద చెరువులో వెటర్నరీ హాస్పిటల్ కి వెళ్లి దగ్గరుండి వైద్యం చేయించి ఆవును రక్షిస్తే, ఇంత ఘోరమైన అబద్ధాలు ఎలా చెప్తారు అరవిందబాబు.. ఇంతకంటే ఘోరమైన అబద్ధం ఇంకా ఏమైనా ఉందా అని ఎదవ చేశారు !అరవింద్ బాబు అందరివాడు అని చెబుతున్నావు ! నీకు సంబంధించిన నీ ఎల్లో మీడియా టీవీ ఛానల్ వాళ్లే చెప్పారు! నీ కళ్ళు మూసుకుపోయాయా? నీకు ఎవరు చెప్పేవారు లేరా ? అని తీవ్ర విమర్శలు చేశారు!నువ్వు ఏదో గాలిలో గెలిచావు ! రాష్ట్రమంతా వీచిన గాలిలో గెలిచిన వాడివి! లింగుంట భూముల గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదని, భూముల విషయంలో హైకోర్టు ఆర్డర్ స్వయంగా నేను తీసుకొచ్చానని ,ఆరు నెలల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయమని అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మీ ప్రభుత్వము తిరిగి దాన్ని సింగిల్ బెంచి తీర్పు ఇది , లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కారం చేయడానికి ఐదుకోట్లు కావాలని అడిగిన నువ్వు, లింగం గుంట్ల భూముల గురించి మాట్లాడతావా! జేఎన్టీయూ కాలేజ్ లోహాస్టల్ బాగు చేయటం రెండు సంవత్సరాలు అయినా మీకు చేతకాలేదు! అని ఎద్దేవా చేశారు!ఏ పంటకు మద్దతు ధర లేదని రైతు కన్నీళు పెట్టుకుంటున్నాడని రాబోయే ఎన్నికల్లో ఓడించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు క్రిస్టియన్ పాలెం కు వెళ్తే అక్కడ మహిళలు ..అయ్యా జగనన్న ప్రభుత్వ హయాంలో 5 వేళ్ళునోట్లో వెళ్లినాయని,ఇప్పుడు రెండు వేళు కూడా పోవడం లేదని వాపోయారని, సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు మమ్మల్ని మోసం చేశాడని ప్రజలు చెప్పుకుంటున్నారని ,మేము చెప్పిన సమస్యల్ని స్వీకరించి పూర్తి చేయి ,అంతే తప్ప విమర్శలు చేయడం మానుకోవాలి !అని .ఎస్ ఆర్ కె టి లో వారానికి ఒకసారి కూడా మంచినీళు రావట్లేదని అక్కడి ప్రజలు ధర్నా చేస్తున్నారని ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమాన్ని ఆపేది లేదని ,సమస్యలపై స్పందించమని, పరిష్కరించమని ఎమ్మెల్యే అరవింద బాబుకు ఈ సందర్భంగా హెచ్చరించారు

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కా రానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్య లతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 134 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచే యాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరిం చాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వ హించాలన్నారు. అర్జీ దారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## హెరిటేజ్ మిల్క్ ప్రొడక్ట్స్ నూతన ఔట్‌లెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో హెరిటేజ్ ఫ్రెష్ మిల్క్, మిల్క్ ప్రొడక్ట్స్ నూతన వ్యాపార కేంద్రం సోమవారం ఘనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, రిబ్బన్ కట్ చేసి ఔట్‌లెట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ హెరిటేజ్ వంటి ప్రముఖ సంస్థలు నరస రావుపేట లో కొత్త బ్రాంచ్‌లు ప్రారంభించడం పట్టణ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు సులభంగా అందేలా చేస్తుందని, ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుం దని పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో హెరిటేజ్ సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార వేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొత్త ఔట్‌లెట్ ప్రారంభం సందర్భంగా హెరిటేజ్ తరపున ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మానసిక వికలాంగుడు, తన బ్రతుకంతా అవినీతిమయం

- ప్రభుత్వ ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎమ్మెల్యే కుట్ర చేశాడు
- సమగ్ర దర్యాప్తు చేసి కుట్ర కోణాన్ని చేదిస్తాం
- వైసిపి ఎప్పటికీ అధికారంలోకి రాదు
- కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఒక మానసిక రోగి మరియు మానసిక వికలాంగుడు అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం టీడీపీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. గోపిరెడ్డి ఒక్క మానసిక రోగి మరియు మానసిక వికలాంగు డిగా అభివర్ణించారు. అతనిపై అవినీతి ఆరోపణలు గుప్పించారు. ఇటీవల ప్రభుత్వ ఆసుప త్రిలో జరిగిన సర్జికల్ బ్లేడు సంఘటనను కుట్రగా పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి పిపి యూనిట్ లో ఒక మహిళకు సర్జరీ చేసిన సమయం లో తొడలో సర్జికల్ బ్లేడు మిగిలిపోయినట్లు ఆరోప ణలు రావడంతో డాక్టర్ మరియు సహాయకుడిని సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ఇందులో కుట్ర కోణం దాగి ఉంది. ఆ మహిళ భర్త గత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేశారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కావాలని హాస్పిటల్‌పై అభియో గాలు మోపటానికి ఆమెను అడ్డం పెట్టుకుని నిందలు మోపారని ఆరోపించారు. ఈ సంఘట నపై సమగ్ర దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. గోపిరెడ్డి చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నేను రాజకీ యాల్లోకి సేవ చేయడానికి వచ్చాను. ఆస్తులు సంపాదించు కోవటానికి కాదు అని అన్నారు. గోపిరెడ్డి గత ప్రభుత్వ హయాంలో కరోనా కాలంలో ఇంజక్షన్ల ను అక్రమంగా అమ్మి 60 కోట్లు సంపాదించాడని ఆరోపించారు. అంతేకాకుండా జనరిక్ మెడికల్ షాపు ల నుంచి డబ్బులు వసూలు చేయడం, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పేషెంట్లను తన సొంత హాస్పిటల్‌కు తరలించి కోట్లు సంపాదిం చడు. హాస్పటల్ సిబ్బందిని, డాక్టర్లను ట్రాన్సుర్లు చేయించటం వంటి ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వంలో అటువంటి దుర్మార్గపు పనులు లేవు అని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో వైసీపీలోనే మూడంతులు నాయకులు, కార్యకర్తలు గోపిరెడ్డికి టికెట్ ఇవ్వవద్దని జగన్మోహన్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. అధికారం పోయినా అతని బుద్ధి మాత్రం మారలేదు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిరోజు శానిటేషన్ పనులను సమీక్షిస్తూ, సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. నరసరావు పేట మున్సిపాలిటీ శుభ్రంగా ఉంది అని చెప్పారు. కోడెల ప్రసాద్ రావు స్టేడియాన్ని పరిశుభ్రంగా చేశా మని, వాష్ రూములు కట్టించామని, క్రీడాకా రులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఎప్పటికీ అధికారం చేపట్టదు, నరసరావుపేటలో గోపిరెడ్డి ఎప్పటికీ ఎమ్మెల్యే కాలేడు అని ఎమ్మెల్యే అరవింద్ బాబు శబదం చేశారు. పార్టీ నాయకులు గూడూరు శేఖర్, రామకృష్ణ లు మాట్లాడుతూ గోపిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపిరెడ్డి అవినీతి గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. మా ఎమ్మెల్యే అవినీతి చేశాడని చెప్తుంటే ప్రజలు నవ్వుతున్నారు" అని అన్నారు. సదరన్ సర్టిఫికెట్ ల జారిలో రూ.వేలల్లో అక్రమ వసూళ్లు చేసిన చరిత్ర వైసీపీ దె అని మా పై బురద జల్లాలనుకోవటం దుర్మార్గం అని అన్నారు. గతంలో నెలకు 150 డెలివరీ లు ఉంటే మా ప్రభు త్వంలో డెలివరీలు నెలకు 400 వరకు పెరిగాయి అని చెప్పారు. గోపిరెడ్డి అవినీతి చిట్టాను విప్పుతూ హాస్పిటల్ ముందు నాగేశ్వరావు అనే వ్యక్తిని అడ్డు పెట్టుకుని నెలకు 2 లక్షలు వసూలు చేశాడు. స్కానిం గ్‌లను అశ్రిత సాయి స్కాన్ సెంటర్‌కు పంపించి నెలకు 5 లక్షలు సంపాదించాడు. కరోనా సమయం లో బ్లీచింగ్ పౌడర్ బిల్లులతో 30 లక్షలు దోచుకు న్నాడని ఆరోపించారు. గర్భిణీలను తన అనుచరుడు శేషిరెడ్డి హాస్పిటల్‌కు తరలించడం, ప్రభుత్వ పరికరాలను సొంత హాస్పిట ల్‌కు తీసుకెళ్లడం వంటి ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వం లో గోపిరెడ్డి 2000 కోట్లు సంపాదిం చాడు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గోపిరెడ్డి అని వ్యాఖ్యానిం చారు. సమయం వచ్చినప్పుడు మరిన్ని వివరాలు బయటపెడతా మని, గోపిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో కెమికల్ బయాలజీ పై అంతర్జాతీయ సదస్సు




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం అధ్వర్యంలో సోమవారం ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కెమికల్ బయాలజీ అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి పేరున్న శాస్త్రవేత్తలు, పరిశోధనా రంగ నిపుణులు, యంగ్ స్కాలర్స్ హాజరయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సదస్సును ప్రారంభించి శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. జీవ, రసాయన శాస్త్రాల మధ్య బలమైన బంధాన్ని డాక్టర్ సతీష్ వివరించారు. జీవ రసాయన శాస్త్రంలో నూతన ఆవిష్కరణల కోసం కృషి చేయాలని ఆచార్య సతీష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రసాయన శాస్త్రం విభాగం ఏర్పాటు చేసిన సదస్సు ప్రాధాన్యతను వివరించారు. ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ స్కూల్ డీన్ డాక్టర్ సీవీ టామి యూనివర్సిటీలోని ఇంటర్ డిసిప్లినరీ ఎంగేజ్ మెంట్ విలువను వివరించారు. ఈబీసీబీ వంటి సదస్సులు శాస్త్రవేత్తల పరిశోధనా సామర్థ్యాలను పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా జనరసాయన శాస్త్రంలో పెరుగుతున్న పరిశోధనలు, వాటి ప్రాధాన్యతలను వివరించారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ అబ్స్ట్రాక్ట్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సభ్యసాచి చక్రవర్తి, కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ ఎల్లి పెల్లి సతీష్, డాక్టర్ రాజసాండ్యన్, బెంగళూరు ఐఐఎస్సీ నుంచి విచ్చేసిన ప్రొఫెసర్ రాఘవన్ వరదరాజన్, ప్రొఫెసర్ హరినాథ్, ప్రొఫెసర్ సోను వేణుగోపాలరావు, డాక్టర్ వెంకట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సూచనకు స్పందించిన చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** టిడిపి కార్యకర్తకు సాయం చేస్తానని హామీ యువ నేత, మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు స్పందించారు. బొల్లాపల్లి మండలం గరికపాడు టిడిపి గ్రామ ప్రెసిడెంట్ రామారావు పార్టీ కోసం పని చేశానని, అన్ని పోగొట్టుకున్నానని, పార్టీ అంటే ప్రాణమని, ఇల్లు లేక, ఇద్దరు ఆడపిల్లల్ని చదివించుకునే ఆర్థిక స్థోమత లేక కష్టాల్లో ఉన్నానని మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. టిడిపి కార్యకర్త రామారావు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూడాలని మంత్రి లోకేష్ బాబు ట్విట్టర్ వేదికగా చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కు సూచించారు. వెంటనే స్పందించిన జీవి ఆంజనేయులు గరికపాడు టిడిపి కార్యకర్త రామారావును కలిసి వారి సమస్యలను, కష్టాలను విన్నారు. పిల్లల చదువు నిమిత్తం వ్యక్తిగతంగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా సొంత ఇల్లు కట్టిస్తానని టిడిపి కార్యకర్త రామారావు కుటుంబానికి భరోసానిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలో ఏ టీడీపీ కార్యకర్తకు సమస్య వచ్చిన పరిష్కరించేందుకు తాను అండగా ఉండాలని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యకర్తలకు మాట ఇచ్చారు.

## సీఐ చొరవతో వినియోగంలోకి పోలీస్ అవుట్ పోస్ట్




**తెనాలి మేజర్ న్యూస్ :** నిరుపయోగంగా ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ను త్రీ టౌన్ సీఐ సాంబశివరావు చొరవచూపి అందుబాటులోకి తీసుకువచ్చారు. త్రీ టౌన్ పోలీస్టేషన్ పరిధిలో మారిసుపేట రెండు గేట్ల మధ్య పోలీసు అవుట్ పోస్ట్ గతంలో ఏర్పాటు చేశారు. ఈ అవుట్ పోస్ట్ గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. సీఐ సాంబశివరావు దీనిపై దృష్టి సారించి అవుట్ పోస్ట్ కు మరమత్తులు నిర్వహించి అందుబాటులోకి తీసుకువచ్చారు. పోలీస్ అవుట్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. నిరుపయోగంగా ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ సీఐ చొరవతో అందుబాటులోకి రావడం పట్ల ఆ ప్రాంత ప్రాణాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రోన్ కెమెరా నిఘా... జూదరుల అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్ :** డ్రోన్ కెమెరా ద్వారా పేకాడుతున్న వారిని తెనాలి రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. మండల పరిధిలోని ఎరుకలపూడి శివారు కాల్వకట్టపై చెట్ల పొదల్లో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ ఆనంద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులు పేకాడుతున్నట్లు గుర్తించారు. దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా ఐదుగురు వ్యక్తులు పారిపోయారు. ఏడుగురిపై కేసు నమోదు చేయడంతో పాటు రూ.1700 నగదు, మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# నూజెండ్ల మండలంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సంబరాలు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో ఉన్న ఎం.పి.పి.ఎస్. పాఠశాల ఆవరణ నందు గల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి రవిచంద్ర హాజరై దివ్యాంగుల హక్కులు, వారి సాధికారత మరియు సమాన అవకాశాల కల్పనపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల పాత్ర ఎంతో ముఖ్యమని వారికి అవసరమైన సౌకర్యాలు, విద్య, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల సానుభూతితో కాక సమానత్వ భావంతో చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా రావు మాట్లాడుతూ, దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసుకొని అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు రంగారావు, యలమంద రావు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, MRC సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సొసైటీ ఉద్యోగుల ధర్నా



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార ఉద్యోగుల యూనియాన్ ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల బ్రాంచ్ పరిధిలో గల సొసైటీ సిబ్బంది యొక్క సమస్యలపై సోమవారం జానపాడు రోడ్డులోనే బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. తమ యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు. ఈ ధర్నాలో భాగంగా ఉద్యోగులు ప్రధాన జీవో 36 ప్రకారం పేస్కేల్ అమలుపరచాలని, గ్రాట్యూటి చట్టప్రకారం ఇవ్వాలని, డ్యూటీలో ఉన్న జీతాలును రద్దు చేయాలని ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలని 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అంతే కాకుండా సహకార సంఘాలు ప్రైవేటుపరం కాకుండా చట్టసవరణ చేసి ప్రభుత్వం కాపాడాలని సహకార వ్యవస్థలోని మూడించల విధానములో మాత్రమే రుణాలు మంజూరు చేయాలని డిసిసిబి డైరెక్టర్ లోనింగ్ విధానాన్ని నిలుపదాలు చేయాలని డిసిసిబిలు పి.ఎ.సి.ఎస్ ల షేరు దనంపైఆరు శాతం కనీస డివిడెండ్ లేదా వడ్డీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సీఈవో అరుణ, కరాలపాడు సీఈఓ అంకారావు, మాచవరం సీఈవో గొల్లపల్లి గోపి, పెద్దాపురం సీఈవో వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల సీఈఓ వేర్ ఆర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది అందరూ కలిసి సమస్యల వెనుతి పత్రాన్ని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కి అందజేశారు.

# కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్‌గా తుల్లిమిల్లి రామకృష్ణ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్‌గా మంగళగిరికి చెందిన తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా సోమవారం రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, సంఘటన మంత్రి మధుకర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నట్లు రామకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో 05 - కాయ్ యన్ సి సి స్వచ్ఛంద విరాళాల సేకరణ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమార్థం నిర్వహించే ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాల ప్రకారం 23వ ఆంధ్ర ప్రదేశ్ బెటాలియన్ సూచనల ప్రకారం స్థానిక నరసరావు పేట ఇంజనీరింగ్ కళాశాలలో 05-కాయ్ యన్ సి సి ఆధ్వర్యంలో స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఎన్సిసి కేడెట్లు తరగతి గదులు, విభాగాలు, బ్లాక్ లను సందర్శిస్తూ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుండి విరాళాలు సేకరించారని, సేకరించిన నిధులు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి అందజేయబడతాయని తెలిపారు. కళాశాల చైర్మన్ ఎం.వి. కోటేశ్వర రావు మాట్లాడుతూ "సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఫ్లాగ్ డే విరాళం అత్యంత విలువైనదని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 05 - కాయ్ యన్ సి సి టీమ్కు అభినందనలు తెలిపారు. కళాశాల సెక్రటరీ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ జవాన్ల కుటుంబ సంక్షేమానికి మా కళాశాల యన్ సి సి కేడెట్లు చేస్తున్న సేవ ప్రశంసనీయమని, యువత లో విలువలు పెంపొందించడానికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "05-కాయ్ యన్ సి సి కేడెట్లు ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని అత్యుత్తమ క్రమశిక్షణతో నిర్వహించారని, కళాశాల యాజమా న్యం యొక్క సహకారంతో దేశభక్తిని అలవర్చే ఇలాంటి కార్యక్రమాలను మేము కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అసోసియేట్ యన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ మెడికొండ రాజేష్ బాబు ని, సీనియర్ కేడెట్లు మణి కుమార్, యన్. సాహిత్య రెడ్డి, B.కిషోర్ బాబు, కె.గురు సాయి, పి.అనూష, బి.వినయ్ కుమార్ మరియు సహకరించిన అందరికీ కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియచేసింది.



# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం కావాలి, యువతను భాగస్వామ్యం చేయాలి

## - రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో ఎమ్మెల్యే కన్నా






**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలని రక్తదాన కార్యక్రమాలను యువతను భాగస్వామ్యం చేయాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మాడా విశ్వేశ్వరరావు కల్యాణ మండపంలో జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసి నియోజకవర్గానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అందించిన దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా రెడ్డి క్రాస్ చైర్మన్ శేషగిరిరావు, కూటమి నాయకులు రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# యాదవ ద్రోహి చంద్రబాబు


- యాదవులకు పదవులు ఇచ్చిన నేత వైఎస్ జగన్
- జంగాల శింగరయ్య యాదవ్



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఈ రాష్ట్రంలో యాదవులకు ద్రోహం చేసిన వారు ఎవరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబేనని వైసిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల శింగరయ్య యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు దాచేపల్లి లో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు బీసీల్లో ఎందరికి రాజ్యసభ పదవులు ఇచ్చారు. వైఎస్ జగన్ యాదవులను దూషించారంటూ, చంద్రబాబు ఆదేశాలతో టిడిపి నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని, యాదవ సామాజిక వర్గం అంతా జగన్మోహన్ రెడ్డి ఏం మాట్లాడారనే విషయాన్ని ఒకసారి చూడాలని జంగాల కోరారు. చంద్రబాబు యాదవ ద్రోహి అని, యాదవ్ కులానికి గతం నుంచి ఆయన తీరని అన్యాయం చేశారన్నారు. టీటీడీ లో యాదవులకు వంశపారంపర్య హక్కును తొలగించారని, ఎన్నికల ముందు వైఎస్ జగన్ యాదవ్ ల కు ఇచ్చిన హామీ ప్రకారం ఫైలుపై సంతకం చేసి యాదవుల హక్కును పునరుద్ధించారని జంగాల గుర్తు చేశారు. గొల్ల మండపాన్ని సైతం ఏర్పాటు చేశారన్నారు. వైఎస్ జగన్ హయాంలో యాదవులు, బీసీలకు ఎన్నో పదవులు కేటాయించారని గుర్తు చేశారు. యాదవులు, బీసీలకు చంద్రబాబు ఏం న్యాయం చేశారని నిలదీశారు. బీసీలను ఎన్ని తిట్లు తిట్టా రో... గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలను ఎన్ని తిట్లు తిట్టా రో... ఎంత చులకనగా చూశారో బీసీలకు తెలు స ని అన్నారు. నాయి బ్రాహ్మణుల తోకలు కత్తిరిస్తానని, తాట తీ స్తానని విరుచుకుబడిన విషయాన్ని ఎవరు మర్చిపోరన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలనుకుంటారని ఎస్సీలను సైతం అవమానించారని మండిపడ్డారు. జగన్ హయాంలో నాయి బ్రాహ్మణులు, రజకులు, రైతులు, ఇలా అందరికీ వివిధ పథకాలలో భాగంగా సంక్షేమం అందజేశారని చెప్పారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అని హామీ ఇచ్చి ఏం చేస్తున్నారని నిలదీశారు. చంద్రబాబు లా బీసీలను జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా తోకలు కట్ చేస్తానన్నారా, తాటతీస్తా, తోలు తీస్తా అనే పదాలు ఎప్పుడైనా అన్నారా. కేవలం వాడు అన్న పదం తీసుకొని యాదవులను ఏదో అనేసారంటూ అపవాదులు వేయడం ఏమిటిఅని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ తీసేసి చంద్రబాబు బీసీలు యాదవులను మోసం చేశారని మండిపడ్డారు. బడుగు - బలహీన వర్గాలను అవమానించి, మోసం చేసిన చంద్రబాబుకు పరిపాలన చేసే అర్హత లేదని జంగాల పేర్కొన్నారు.

# సీఎంని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు

## వినతి పత్రం అందజేసిన ఏపీజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణాంజనేయులు తదితరులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మీడియా అక్రిడిటేషన్‌లు నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా 2026-27 సంవత్సరానికి సంబంధించి మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కలిసి ఏపీజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణాంజనేయులు కోరారు. ప్రస్తుతం మీడియా అక్రిడిటేషన్ వెబ్ పోర్టల్‌లో అనేక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు తెలియజేశారు. దీనివల్ల జర్నలిస్టులకు అప్లికేషన్ ప్రక్రియలో సమస్యలు తలెత్తుతున్నాయని విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యలపై స్పందిస్తూ తక్షణమే వెబ్ పోర్టల్ లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శివ రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు ఎం. అనిల్ లు సీఎం చంద్రబాబు నాయుడు ని వేర్వేరు గా కలిశారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమోహన్, తో పాటు మరికొందరు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** 10 తరగతిలో వినుకొండ విద్యార్థి స్టేట్ ఫస్ట్ వస్తే 3 లక్షలు క్యాష్ అవార్డుఉత్తమ ఉపాధ్యాయులకు సింగపూర్ ట్రిప్‌రాష్ట్రంలో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ బాబు పనిచేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్ లో గల వై కన్వర్షన్ హాల్లో సోమవారం సాయంత్రం వినుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించగా చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి విద్యార్థులు విద్యతోపాటు విలువలు చాలా ముఖ్యమని మంత్రి నారా లోకేష్ విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలు నైపుణ్యతను గుర్తించి వారిలో దేశభక్తి, జన్మభూమిపై ప్రేమ, మానవత్వం, నైతిక విలువలు పెంపొందించి ఆదర్శ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందుకు అందరూ సహకరించాలని కోరారు. విద్యా వ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చి 117 జీవోను రద్దుచేసి మూసివేసిన స్కూలను కూడా కొనసాగింపులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,340 టీచర్ పోస్టులను భర్తీ చేసి రాష్ట్రంలో కొంతమేర ఉపాధ్యాయుల కొరతను తీర్చడం జరిగిందన్నారు. పదవ తరగతిలో 2026 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 3 లక్షలు క్యాష్ అవార్డుపదో తరగతి పరీక్షల్లో వినుకొండ నియోజకవర్గంలోని విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధిస్తే శివశక్తి ఫౌండేషన్ ద్వారా 3 లక్షలు క్యాష్ అవార్డు అందించడం జరుగుతుందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రకటించారు. జిల్లా ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 2 లక్షలు, నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 1 లక్ష రూపాయలు క్యాష్ రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఏడు సబ్జెక్టులలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి శివశక్తి ఫౌండేషన్ నుంచి అవార్డుతో పాటు వారిని ప్రభుత్వం తరఫున సింగపూర్ ట్రిప్ పంపించడం జరుగుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు ఉత్తమ ఉపాధ్యాయులను గతంలో సింగపూర్ పంపడం జరిగిందని, ఈ ఏడాది కూడా బెస్ట్ టీచర్స్ ను సింగపూర్ ట్రిప్పు అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పదో తరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయులు ఉత్తమ టీచర్లుగా అవార్డు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో 46 లక్షలతో అభివృద్ధి పనులు



## వార్డ్ సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నర కాలంలోనే 12 వ వార్డులో రూ. 46 లక్షల తో అభివృద్ధి పనులు చేశామని సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ వివరించారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డు నందు ముఖ్య నాయకులతో, సచివాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టా లన్నారు.కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇం టికి వివరించాలని తెలియజేశారు. ప్రతి వార్డు ను అభివృద్ధి పథంలో ముందు ఉంచేలా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు, వార్డుల కౌన్సిలర్లు,కూటమి నాయకులు అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# సీపీఎస్ పల్నాడు కన్వీనర్ గా జెల్ది విజయప్రసాద్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఎస్ టి యు పల్నాడు జిల్లా సిపిఎస్ విభాగం కన్వీనర్ గా సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జెల్ది విజయప్రసాద్ ఎన్నికయ్యారు.. నరసరావుపేట ఎస్ఎస్ ఎన్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా విజయప్రసాద్ మాట్లాడుతూ ఎస్ టి యు ఆధ్వర్యంలో ఓపిఎస్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమాలు జయప్రదం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఏపిఎస్టిఎఫ్ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్ బాబు ,పల్నాడు జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి కి ధన్యవాదములు తెలియచేశారు.

# దుర్గి ఏపీ మోడల్ స్కూల్ లో మట్టి ఆరోగ్యం, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



**దుర్గ మేజర్ న్యూస్ :** దుర్గి మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు శుక్రవారం మట్టి ఆరోగ్యం మరియు సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోయిల్ హెల్త్ మరియు ఫెర్టిలిటీ , స్కీమ్ మరియు పార్నింగ్ - సోయిల్ హెల్త్ కార్డ్ ప్రోగ్రాము క్రింద ఎ ఎం సి సోయిల్ టెస్టింగ్ ల్యాబ్ , పల్నాడు జిల్లా సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో 7వ, 8వ మరియు 9వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. పంటల పెరుగుదలలో మట్టి ఆరోగ్యం, సేంద్రీయ పదార్థాల వినియోగం, జీవ ప్రవంతుల సంరక్షణ, మట్టి జీవక్రియను పెంపొందించే వివిధ పద్ధతుల గురించి నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.సందర్భంగా సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించిన అధికారులు, రసాయనాల వినియోగం తగ్గడం ద్వారా మానవ ఆరోగ్యం, పర్యావరణం రక్షించబడుతుందన్నారు. మట్టి సూక్ష్మజీవులు పెరిగి సహజంగా పోషకాలు మెరుగుపడతాయని, దీర్ఘకాలంలో నేల ఉత్పాదకత పెరిగి రైతులకు లాభాలను అందిస్తుందని తెలిపారు.మట్టి ఆరోగ్యం మెరుగైతే పంటలకు సమృద్ధిగా పోషకాలు లభించడం, నేల నీరు నిల్వ చేసే సామర్థ్యం పెరగడం, పంటల్లో రోగ నిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలను కూడా వివరించారు.కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి. బాలస్వామి, సోషల్ టీచర్ ఎన్.వి. శివయ్య, సైన్స్ టీచర్ ఎం.నరసయ్య, పి. యాకోబు, ఎఓ- ఎస్ టి ఎల్ ఎం. అరుణ, ఎఓ-డిఆర్సి దుర్గి, మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి, విఏఏ చి. రాఘవ పాల్గొన్నారు.విద్యార్థులకు మట్టి నమూనాలను సేకరించే విధానం, సేంద్రీయ వ్యవసాయాన్ని అమలు చేసే పద్ధతులను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతిసమ్మత వ్యవసాయంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై చైతన్యం నింపిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# పురపాలక సంఘ ఖాళీ స్థలాల పరిరక్షణపై సమీక్ష



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పురపాలక సంఘ పరిధిలోని మునిసిపల్ ఖాళీ స్థలములు, మునిసిపల్ పాఠశాలల భవనములు మరియు వాణిజ్య భవనములు, కమ్యూనిటీ హాలులు, స్మశాన వాటికలు, పార్కులు, వాటర్ ట్యాంకులు, డంపింగ్ యార్డు, హాస్పిటల్స్ తదితర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు మునిసిపల్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశములో మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి వాణి, డీఎస్పీ జనార్దన్ రావు పలువురు మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా వినియోగించి, తద్వారా రాష్ట్ర ప్రభుత్వమునకు బహుళ ఆదాయము చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో వార్డు మహిళా కార్యదర్శులు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, వార్డ్ రెవెన్యూ కార్యదర్శులు, పట్టణ పోలీస్ స్టేషన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జునరావు, రాములు నాయక్, ఎస్ఐ కరీముల్లా, ట్రాఫిక్ ఎస్ఐ మైలా బ్రహ్మయ్య, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగవ రోజు ఎద్దుల బండలాగు బల ప్రదర్శన పోటీలు



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల గ్రామదేవత పాతపాటేశ్వరమ్మ అమ్మవారి 427వ తిరునాల సందర్భంగా గురజాల రైతు సంఘం వారి ఆధ్వర్యంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో నిర్వహిస్తున్న 32వ ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శనకు సంబంధించి ఈరోజు నాల్గవ రోజు ఆరుపళ్ళ విభాగానికి సంబంధించి ప్రదర్శన నీ ప్రారంభించి మొదటి జత కు పూజా కార్యక్రమాలు నిర్వహించిన గురజాల శాఖ ఎస్బిఐ మేనేజర్ అనిల్, స్టాఫ్ హరీష్.

# రాష్ డ్రైవింగ్ చేస్తున్న ఆటో డ్రైవర్ల పై కేసులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ డ్రైవింగ్ చేస్తున్న ఆటో డ్రైవర్ల పై పోలీసులు కేసులు నమోదు చేసారు. పట్టణ మార్కెట్ వంతెన వద్ద త్రీ టౌన్ పోలీసులు సోమవారం వాహన తనిఖీలు చేశారు. ఐదు ఆటోలు రాష్ గా వెళ్తుండడం గుర్తించి కేసులు నమోదు చేసారు.

# శివాలయంలో శ్రీశైలం బోర్డు సభ్యుని పూజలు



**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం (శివాలయం) లో సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబరు శంకరశెట్టి పిచ్చయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు తెలిదేవరపల్లి మహేష్ కుమార్ శర్మ ప్రత్యేక అభిషేకం నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో నామని గోపి, ట్రస్టు బోర్డు ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు, బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ లు శంకరశెట్టి పిచ్చయ్యను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదం అందజేశారు.

# జూదరుల అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్ :** జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టూ టౌన్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 4500 స్వాధీనం చేసుకున్నారు .

# ఈనెల 11న మాచవరం ఎంపీపీ ఎన్నిక



**మాచవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నీలం సాహిని ఆదేశాలమేరకు మాచవరం మండల పరిషత్ అధ్యక్షులు ఎన్నిక ఈనెల 11 నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి తెలిపారు. ఇటీవల మాచవరం ఎంపీపీ దారం అంబులమ్మ మృతి చెందారు. ఎంపీపీ దారం అంబులమ్మ మృతి చెందాలని, జిల్లాస్థాయి అధికారులకు తెలియజేయడంతో, ఆమె స్థానంలో ఎంపీపీని ఎన్నుక చేసుకున్నందుకు ఎన్నికల కమిషన్ వెంటనే నోటిఫికేషన్ జారీ చేశారు. ఎంపీటీసీలు ఈనెల 11న ఎంపిపి ని ఎన్నుకోవడం జరుగుతుంది అని ఎంపీడీవో విష్ణు చిరంజీవి తెలిపారు.